## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



రుద్రంగిలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రుద్రంగి, డిసెంబర్ 17: రుద్రంగి మండల కేంద్రంతోపాటు మానాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి 'సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మికులకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ఈ శిబిరంలో భవన నిర్మాణ కార్మికుల కోసం 19 రకాల టెస్టులు చేసి 50 రకాల ఫలితాలు పొందుతామన్నారు. కార్మికుల బరువు, ఎత్తు, బీపీ, షుగర్, కంటి, దీర్ఘకాలిక నొప్పులు, అల్సర్, థైరాయిడ్, క్యాన్సర్, లివర్ ఫంక్షన్, గుండెకు సంబంధించి ఈసీజీ, రక్త పరీక్షలు, యూరిన్ టెస్టు వంటి పరీక్షలు చేశామన్నారు. ప్రతి ఒక్క కార్మిక కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్ కుమార్, వైద్య సిబ్బంది వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## గృహ ప్రవేశానికి హాజరైన వినోద్‌కుమార్



బోయినపల్లి: కొదురుపాకలో నాయకులతో మాజీ ఎంపీ వినోద్‌కుమార్

బోయినపల్లి, డిసెంబర్ 17: మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నాగయ్య ఆదివారం కొదురుపాకలో నూతన గృహ ప్రవేశం చేయగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులతో యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్, సర్పంచులు గోపాల్‌రెడ్డి, రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, మల్లారెడ్డి, లక్ష్మీరాజం, శంకర్, పురుషోత్తమ్‌రెడ్డి తదితరులున్నారు.

## బీసీ యువజన విభాగం సోషల్ మీడియా మండల కన్వీనర్ నియామకం



వినయ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న పాకాల శ్రీకాంత్

కోనరావుపేట, డిసెంబర్ 17: మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన పాకాల వినయ్‌ను బీసీ యువజన విభాగం సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా నియమించినట్లు బీసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాకాల శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు మల్కపేట గ్రామంలో వినయ్‌కు నియామక పత్రాన్ని అందించి మాట్లాడారు. బీసీ యువకులు సంఘంలో భాగస్వాములై యువజన సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇక్కడ జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేశ్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాకాల శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడింట్ పెద్దూరి శ్రావణ్‌కుమార్, నాయకులు అక్కపల్లి నాగరాజు, చిగురు వెంకన్న, మహిపాల్, కుంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారమివ్వండి
- 15 ద్విచక్రవాహనాలు స్వాధీనం
- కార్డన్ సెర్చ్‌లో డీఎస్పీ నాగేంద్రచారి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేంద్ర చారి

చందుర్తి, డిసెంబర్ 17: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయమని డీఎస్పీ నాగేంద్ర చారి పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆదివారం మండలంలోని సనుగుల అనుబంధ గంగిరెద్దుల కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన నెంబర్ ప్లేట్లు లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. సరైన పత్రాలు చూపించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ, గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తరచూ నిర్వహిస్తామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి, గుడుంబా రవాణా విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐలు అశోక్ ,రాజేశ్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘ నేతలు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 17: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. నేరెళ్లలోని నేరెళ్ల బాధితులు కోల హరీశ్, బానయ్యను కలిశారు. అనంతరం తంగళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలీ సంఘ నేతలు కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ శ్రేణులు బైక్‌లపై ర్యాలీతో సిరిసిల్లకు చేరుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాలగం ప్రవీణ్, వైద్య శివప్రసాద్, మునిగెల రాజు, చోటు, మీరాల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, లింగాల భూపతి,రంగు అంజయ్య, రాజశేఖర్, చుక్క శేఖర్, అంకారపు మహేశ్, మోర శ్రీహరి, మచ్చ ఆంజనేయులు, సామల రమేశ్, మోర లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

### విప్‌కు శుభాకాంక్షలు తెలిపిన డీఎస్పీ

వేములవాడ, డిసెంబర్ 17: ప్రభుత్వ విప్‌గా నియమితులై వేములవాడ రాజన్న సన్నిధికి చేరుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాదాయ మంత్రికి రాజన్న ప్రసాదం అందజేత



వేదోక్త ఆశీర్వచనం చేస్తున్న రాజన్న ఆలయ అర్చకులు, వేదపండితులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖమురళీధర్‌రావుకు వేములవాడ రాజన్న ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాన్ని అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయంలోని నాల్గొవ అంతస్తులోని మంత్రి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన వారికి రాజన్న ఆలయ అర్చకులు, వేద పండితులు ఘనంగా వేదోక్త ఆశీర్వచనం చేసి,స్వామివారి శేషవస్త్రం కప్పి ప్రసాదాన్ని అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి



విలాసాగర్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరిస్తున్న అధికారులు

బోయినపల్లి, డిసెంబర్ 17: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన ఉండాలని ఎంపీడీవో నల్ల రాజేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం విలాసాగర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎంపీడీవో నల్ల రాజేందర్‌రెడ్డి వివరించారు. అనంతరం గ్రామస్తులు వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు కలిసి గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూలపల్లి స్వప్నాంజలి, ఎంపీవో గంగా తిలక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రుద్రంగి మండల సర్వసభ సమావేశం

రుద్రంగి, డిసెంబర్ 17: రుద్రంగి మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశాన్ని ఈనెల 18న సోమవారం(నేడు)ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంపీపీ గంగం స్వరూపారాణి అధ్యక్షతన రుద్రంగిలోని మండల ప్రజా పరిషత్ పరిధిలోని మండల కేంద్రంలోని రైతు వేదికలో సభను ఏర్పాటు చేసినట్లు, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీ తెలిపారు.

## మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

చందుర్తి, డిసెంబర్ 17: శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి నర్సింగాపూర్ గ్రామ ఆలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నక్క గంగాధర్, ప్రధాన కార్యదర్శులుగా ఎర్రం శ్రీమన్నారాయణ, కొత్త ఎల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రాపెల్లి గంగాధర్, కాసారపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇల్లంతకుంట దేవేందర్, ఇల్లంతకుంట గణేశ్ ప్రధాన సలహాదారులుగా చింతకుంట గంగాధర్,పేరుక రాజు ప్రచార కార్యదర్శులుగా సంపునూరి దశరథం, సంపునూరి దేవయ్య కోశాధికారిగా మెరుగు మల్లేశం ఎన్నికయ్యారు. అనంతరం సర్పంచ్ రాపెల్లి గంగాధర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఇక్కడ అన్ని కులసంఘాల ప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



గంగాధర్ (ఫైల్)

రుద్రంగి, డిసెంబర్ 17: ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందూతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన మోతె గంగాధర్(52) 15 రోజుల క్రితం కోరుట్ల నుంచి రుద్రంగి వస్తున్న క్రమంలో కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడగా కరీంనగర్ దవాఖానలో చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. ఇంటి వద్దనే చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం గంగాధర్ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు తెలిపారు. మృతుడు గంగాధర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వధూవరులకు 'చల్మెడ' ఆశీర్వాదం

వేములవాడ, డిసెంబర్ 17: వేములవాడ పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలకు బీఆర్ఎస్ నాయకులుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ఆశీర్వదించారు. ఆదివారం వేములవాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోపు బాలరాజు కుమార్తె అలేఖ్య నిశ్చితార్థం లోహిత్‌తో దువ్వ ఫంక్షన్ హాల్‌లో జరగగా హాజరై ఆశీర్వదించారు. అలాగే వేములవాడ పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ నరాల శేఖర్ సోదరుడు కల్యాణ్ కుమార్తె నూతన వస్త్ర అలంకరణ వేడుక మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో జరుగగా చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ప్యాక్స్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, తీపిరెడ్డి కిషన్ రెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, గూడూరు మధు, తీగల వెంకటేశ్వర్ రావు, నేరెళ్ల శ్రీధర్ గౌడ్ ఉన్నారు.